బీమా చెక్కు అందచేత

కొడిమ్యాల, మార్చి 19: నాచుపల్లికి చెందిన సొగాని నాగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. కాగా, గతంలో నాగయ్య యూనియన్ బ్యాంక్ లో ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం ద్వారా రూ.436 ఇన్సూరెన్స్ చేయించాడు. నాగయ్య మృతి చెందడంతో నామినీ అయిన ఆయన భార్య మంజులకు, మేనేజర్ సంజీవ్‌కుమార్ రూ. రెండు లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజుకుమార్, ఆర్డీవో సాగర్ ఉన్నారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, మార్చి 19: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎల్లం లక్ష్మీరాజం-లత దంపతులు రూ. లక్షా ఒక వెయ్యి నూటా పదహార్లు అందజేశారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజారి నాగరాజు రమేశ్‌కు విరాళం అందజేశారు.

చెక్‌పోస్టు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మార్చి 19: లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్‌లో గల గండిహనుమాన్ ఆలయం వద్ద జిల్లా సరిహద్దులో అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఎస్ఐ అనిల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దు వద్ద వాహనాల రాకపోకలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా దువ్వ లావన్య W/o. రాజు R/o. వాణినగర్, జగిత్యాల టౌన్ & జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల టౌన్ లోని వానినగరిలో విస్తీర్ణం:190.66 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం. 4-1-180 గల దానిని "HDFC BANK LTD" జగిత్యాల బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ దువ్వ లావన్య గారు ఇట్టి ఇంటిని గుడిసె పద్మ W/o. భద్రయ్య R/o. పురానిపేట్ , జగిత్యాల టౌన్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5408/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1242/2002 పోయినదని దువ్వ లావన్య గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో HDFC BANK LTD జగిత్యాల బ్రాంచ్ గారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

NAME CHANGE

★Chinthakidi Srinivas, S/o. Shankaraiah H.No. 3-5-38, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. T.S. my Name was changed as CHINTHAKINDI SRINIVAS.
NTK-317499

CHANGE OF NAME

★I, SAMBHODHAN HANUMANTRAJ RAJAIAH, S/o. Rajaiah Bondaiah, R/o. 9-4-275/4/B/A/1, Srinagar Cly., Karimnagar, TS. Hence forth shall be known as SAMBHODHAN HANUMANTRAJ, S/o. Sambhodhan Rajaiah.
NT-328426

★I, SABERA, D/o. Shaik Hussain, R/o. 2-212, Anantharam , Jagityal, TS. Changed My Name as SYED SABERA BEGAM, W/o. Syed Alim Pasha.
NT-328426

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అందరూ సుభిక్షంగా ఉండాలి

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పూజలు చేస్తున్న అడ్లూరి

జగిత్యాల, మార్చి 19: పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, జిల్లా వేగంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆకాంక్షించారు. జగిత్యాలలోని పోచమ్మ తల్లి ఆలయంలో అడ్లూరికి పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని విప్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, పట్టణాధ్యక్షుడు కొత్త మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, రాష్ట్ర నాయకుడు శంకర్, వర్తక సంఘం అధ్యక్షుడు కమటల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్, కౌన్సిలర్ లలిత పాల్గొన్నారు.

జిల్లాలో అమల్లోకి మోడల్ కోడ్: కలెక్టర్

జగిత్యాల, మార్చి 19 : భారత ఎన్నికల కమిషన్ లోక్‌సభ ఎన్నికల నిర్వహణను ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో మోడల్ కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రచార వాహనం, మైకు, ఇతర త్రా అనుమతుల కోసం రాజకీయ పార్టీలు సింగిల్ విండో పద్ధతిలో సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రి అనుమతులకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 7,09,311 మంది ఓటర్లుండగా, ఇందులో 3,40,627 మంది పురుషులు, 3,68,650 మంది స్త్రీలు, 34 మంది థర్డ్‌జెండర్లు, 31,954 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 785 పోలింగ్ కేంద్రాలున్నాయని వివరించారు. అత్యవసర, ఇతర సేవలకు 1800 425 7620 (కంట్రోల్ రూం), 1959 హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. మోడల్ కోడ్ అమలుకు 18 ఫ్లయింగ్ స్క్వాడ్, 18 స్టాటిస్టిక్ సర్వైవ్ లైన్స్ టీంలు, 18 మోడల్‌కోడ్ అధికారులు, 6 వీడియో వీవింగ్ టీంలు, 91 మంది సెక్టోరల్ అధికారులను నియమించామని, 7 అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ఓటరును ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదన్నారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి పవర్ పాయింట్ ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరణ్ పాల్గొన్నారు.

మైనారిటీలకు ఉచిత సివిల్ కోచింగ్

జగిత్యాల రూరల్, మార్చి 19: తెలంగాణ స్టేట్ మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వంద మంది మైనారిటీ అభ్యర్థులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలకు 33.33 శాతం, శారీరక దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయన్నారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 28న స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. మొదటి సారి ప్రవేశం పొందే అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలన్నారు. కుటుంబ సంవత్సర ఆదాయం రూ. ఐదు లక్షలకు మించరాదన్నారు. వివరాలకు 040 -2 3236112నంబర్‌లో సంప్రదించాలన్నారు.

బీఆర్ఎస్‌తోనే నాయీబ్రాహ్మణుల అభివృద్ధి

• జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నూతన కార్యవర్గం

జగిత్యాల, మార్చి 19: గత ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు అండగా నిలిచిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయీ బ్రాహ్మణ జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే నాయీ బ్రాహ్మణులకు భరోసా లభించిందన్నారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే చేతి వృత్తులకు బీసీ బంధు (రూ.లక్ష ఆర్థిక సాయం) పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనలో నాయీబ్రాహ్మణులు గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక అభివృద్ధి ఫలాలను అందుకున్నారన్నారు. నాయీ ఫెడరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను సైతం నిర్వహించామన్నారు. సెలూన్ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల నాయీబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నాయీబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లాలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి, రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం భవనాలకు సైతం ప్రతి గ్రామంలో, వార్డుల్లో నిధులు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెండెం మహేందర్, కార్యదర్శి శ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మానాల కిషన్, సీనియర్ నాయకులు రాచర్ల విజయ్, బాలరాజు, నారాయణ, గంగారాం, శంకర్, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన వారికి అభినందన

సారంగాపూర్ మండలం ధర్మానాయక్ తండా మాజీ ఉపసర్పంచ్ గుగులావత్ నీల కొడుకు పవన్ కల్యాణ్, కూతురు శిరీష ఇద్దరూ ఇటీవల నిర్వహించిన గురుకుల పాఠశాల టీజీటీ పరీక్షల్లో ఉద్యోగాలు సాధించారు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగాలు సాధించిన ఇద్దరిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, పవన్ కల్యాణ్ ఇటీవల కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో సైతం ఉద్యోగం సాధించాడు. గ్రూప్-4లో మెరిట్ జాబితాలో ఉన్నాడు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

• కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

అయిలాపూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల రూరల్, మార్చి 19: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మంగళవారం అయిలాపూర్ గ్రామంలో అయిలాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో పాటు యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కలిసి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఉపాధ్యక్షుడు గట్ల అనంతస్వామి, ఎంపీటీసీ బోడ గంగాధర్, సహకార సంఘాల అధ్యక్షులు చింతకుంట సాయిరెడ్డి, గడ్డం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్వాల లక్ష్మి, గ్రామాధ్యక్షుడు బండి నరేశ్, నాయకులు పిడుగు సందయ్య, తుక్కారెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

అయిలాపూర్‌లో అరెకటిక సంఘ భవనం, శ్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు అరెకటిక సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గోడికె రాజ్‌కుమార్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అరెకటికె సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

సారంగాపూర్, మార్చి 19: పెంబట్లలోని దుబ్బ రాజేశ్వరస్వామి అనుబంధ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అన్నదానం నిర్వహించారు. కల్యాణోత్సవంలో ఈవో అనూష, ట్రస్ట్ ఫౌండర్ శంకరయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మల్లాపూర్, మార్చి 19: రాఘవపేటలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పురోహితుడు మాధవాచార్యుల ఆధ్వర్యంలో నిత్య హోమం, ఎడుర్కోలు, పల్లకీసేవ, స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, కమిటీ అధ్యక్షుడు నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మార్కండేయస్వామి ఆలయ వార్షికోత్సవం

మల్లాపూర్, మార్చి 19: పాతదాంరాజ్‌పల్లిలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో హోమం, కుంకుమ పూజ, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం, మాజీ సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మహిళా డిగ్రీ కళాశాలకు నిధులు

జగిత్యాల టౌన్, మార్చి 19: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులకు పీఎం యూఎస్‌హెచ్ఏ (ఆర్‌యూఎస్ఏ) ద్వారా రూ. 5 కోట్ల నిధులు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.సత్యనారాయణ తెలిపారు. కళాశాల న్యాక్ గ్రేడింగ్‌లో సీజీపీఏ 2.78 పాయింట్లతో బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించి ఉత్తమ స్థానంలో నిలిచిందన్నారు. అందుకు గానూ రూ. 5 కోట్లు విడుదలయ్యాయన్నారు. న్యాక్‌లో ఉత్తమ గ్రేడ్ సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులు, కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా కండక్టర్‌పై దాడి

కోరుట్ల, మార్చి 19: పట్టణంలోని ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు మహిళా కండక్టర్‌పై దాడి చేసిన ఘటన కోరుట్లలో మంగళవారం జరిగింది. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోరుట్ల కొత్త బస్టాండులో ప్రయాణికులను ఎక్కించుకుని తిరిగి వేములవాడకు వెళ్తున్నది. బస్సులో ఎక్కిన ఓ వ్యక్తి మద్యం మత్తులో మహిళా కండక్టర్‌తో వాగ్వాదానికి దిగాడు. అనంతరం దాడి చేశాడు. మార్గమధ్యంలో ఐబీ రోడ్డు వద్ద బస్సును నిలిపిన డ్రైవర్, దాడి చేసిన వ్యక్తిని పోలీసులకు అప్పగించాడు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

కోరుట్ల, మార్చి 19: వాటర్‌ప్లాంట్‌లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. బాటిళ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఐఎస్ఐ లైసెన్స్ తీసుకోని యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, వాటర్ ప్లాంట్ల యజమానులు, తదితరులు ఉన్నారు.

దహన సంస్కారాలకు చేయూత

మల్లాపూర్, మార్చి 19: మొగిలిపేటలోని పేద కుటుంబానికి చెందిన బొక్కనపల్లి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు కావాల్సిన ఏర్పాట్లు చేసి అంత్యక్రియలు పూర్తి చేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన ట్రస్ట్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఇక్కడ ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు మణిదీప్, రాంప్రసాద్, మనోజ్, గణేశ్ పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 19: హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదుతోపాటు రూ.5వేల జరిమానా విధిస్తూ జగిత్యాల అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి సుగాలి నారాయణ మంగళవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గటూర్ మండలం ముత్తునూర్‌కు బైరం దామోదర్, సింగం రాజయ్య ఇద్దరు స్నేహితులు. రాజయ్యకు సాగునీటి విషయంలో గ్రామానికి చెందిన శ్రీపతి ప్రభాకర్‌తో గొడవలు జరుగుతుండేవి. సింగం రాజయ్యను ప్రభాకర్ ఎలాగైనా అంతమొందించాలని నిశ్చయించుకున్నాడు. 2009, డిసెంబర్ 24న గ్రామానికి చెందిన నేరెళ్ల రాజయ్య సాయంతో ప్రభాకర్ కత్తులతో దాడి చేయగా, సింగం రాజయ్య తప్పించుకొని పారిపోయాడు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న బైరం దామోదర్‌ను ప్రభాకర్, నేరెళ్ల రాజయ్య కత్తులతో పొడవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దామోదర్ తమ్ముడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎనిమిదేండ్లుగా తప్పించుకు తిరుగుతున్న ప్రభాకర్, నేరెళ్ల రాజయ్యను పట్టుకుని పోలీసులు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టారు. అడిషనల్ పీపీ కే మల్లేశం కేసును వాదించగా, నేరం రుజువైంది. దీంతో దామోదర్, రాజయ్యకు జీవిత ఖైదుతోపాటు తలా రూ.5వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కమిటీ సభ్యుడికి సన్మానం

ధర్మపురి, మార్చి 19: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుడు జక్కు రవీందర్‌ను ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కమటాల రవీందర్, రాష్ట్ర నాయకులు గంగాధర్, కస్తూరి సుధాకర్, టీఏ రెడ్డి, కిష్టయ్య, బీఎల్ నర్సయ్య, మోహన్, రాజేశం, శంకర్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

మల్లాపూర్, మార్చి 19: వీవీరావు పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై విద్యార్థినులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ధర్మేంద్ర పటేల్, లియో జిల్లా చైర్మన్ దిలీప్ కులకర్ణి మాట్లాడుతూ.. విద్యార్థినులు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, తదితర అంశాలపై అందరికీ అవగాహన ఉండాలని సూచించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు దత్తాత్రేయ, విద్యా కమిటీ చైర్మన్ తోట మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లోన్ చెల్లించే స్థోమత లేక కార్పెంటర్ ఆత్మహత్య

కోరుట్ల, మార్చి 19: వైద్య ఖర్చుల కోసం బ్యాంకులో రుణం తీసుకున్న ఓ వ్యక్తి తిరిగి చెల్లించే స్థోమత లేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కోరుట్ల పట్టణంలో మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట కాలనీకి చెందిన శంకర్ (45) కార్పెంటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గతంలో బెంగళూర్‌లో కార్పెంటర్‌గా పని చేస్తున్న సమయంలో గుండెపోటు రాగా, అక్కడే శస్త్రచికిత్స జరిగింది. ఈ క్రమంలో వైద్య ఖర్చుల కోసం అక్కడే పలు బ్యాంకుల్లో రుణం తీసుకున్నాడు. లోన్ తీర్చే మార్గం దొరక్క మనస్తాపంతో ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మల్లాపూర్, డబ్బ లో పోషణ్ పక్వాడా

మల్లాపూర్/ఇబ్రహీంపట్నం, మార్చి 19: మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు రక్తహీనత నివారణ కోసం మిల్లెట్స్ పోషకాహారం, గిరిజన సంప్రదాయ ప్రాంతీయ పద్ధతుల పోషణపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు కొర్రలు, సామలు, అరికలు, ఊదలు, అండుకొర్రలను రోజు తినే ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థుల ఎత్తు, బరువును చూ డడంతో పాటు, పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇక్కడ సూపర్‌వైజర్లు శంకరమ్మ, ప్రతిభ, ఏఎన్ఎం ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు రాధ, ఇందిర, భవాని, పంచాయతీ కార్యదర్శి రాశి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాపూర్: పోషణ్ పక్వాడాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ఉపాధ్యక్షురాలికి సన్మానం

జగిత్యాల రూరల్, మార్చి19: రాష్ట్ర సెర్ప్ ఎంఎస్‌సీసీ యూనియన్ ఉపాధ్యక్షురాలిగా జగిత్యాల రూరల్ మండల ఎంఎస్‌సీసీ బాలె మరియా నియమితులయ్యారు. కాగా మంగళవారం సెర్ప్ సిబ్బంది కార్యాలయ ఆవరణలో ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీలు, సమాఖ్య అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

'రైతు నేస్తం'పై వీడియో కాన్ఫరెన్స్

సారంగాపూర్, మార్చి 19: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయగా రైతులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఆధునిక సాంకేతిక విధానాలు, పంటలకు సంబంధించిన వివిధ అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించారు. వరిలో ప్రస్తుతం పాటించాల్సిన మెళకువలు, ఆయిల్ పామ్ సాగు, వేసవిలో కూరగాయల సస్యరక్షణ, మందుల వాడకం, తదితర అంశాలపై రైతులకు